



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



పాడేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో మహనీయుల త్యాగం వల్లే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు. స్థానిక తలారి సింగి ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన సువిశాల భారతావనిలో 78వ వసంతంలోకి అడుగు పెడుతున్న వేళ ఈ స్వాతంత్ర్యం సిద్ధించేందుకు త్యాగం, కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య పోరాట యోధులు, దేశభక్తుల గురించి వివరించారు. ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లాతో ఎంతో అనుబంధమున్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, కందాళ సుబ్రహ్మణ్యం తిలక్, తెన్నేటి విశ్వనాథం, దిగుమర్తి రామస్వామి, కేఎస్ గుప్త, ఆదివాసీ యోధులు గాం గంటందొర, గాం మల్లుదొర, బోనంగి పండుపడాల్, తగ్గి వీరయ్యదొర, కంకిపాటి ఎండుపడాల్, మొట్టడం వీరయ్యదొర, మర్రికామయ్యలను కలెక్టర్ ప్రస్తావించారు. పిన్న వయస్సులోనే అల్లూరి సీతారామరాజు గిరిజనుల అండతో స్వాతంత్ర్య కోసం ఆంగ్లేయులతో చేసిన పోరాటాన్ని వివరించారు. అల్లూరి నడిచిన నేలలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను ఏర్పాటు చేయడం విశేషమన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో కలెక్టర్ ప్రసంగంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావించలేదు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్‌బర్ధార్, జేసీ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, డీఆర్వో బి.పద్మావతి, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పోలీస్ జాగిలం రాఖీ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. పోలీసులు కళ్లకు గంతలు కట్టుకుని చేసిన ఆయుధ ప్రదర్శన అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా 22 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందర్నీ అలరించారు. పాడేరు కేజీబీవీ, గురుకుల బాలికలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చెడు వ్యసనాలు, డ్రగ్స్ వినియోగం అరికట్టాలని చేసిన ప్రదర్శనలు ఆలోచింపజేశాయి. దీంతో డిగ్రీ కళాశాల విద్యార్థులను కలెక్టర్ వేదికపైకి ఆహ్వానించి అభినందించారు. అలాగే వైద్యశాఖ డోలీ మోతల నివారణ, ఆస్పత్రిలో సుఖ ప్రసవాలపై చేసిన ప్రదర్శన, ఐసీడీఎస్ చిన్నారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాడేరు ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతం, దేశ రక్షణ కోసం ఆర్మీ సైనికుల పోరాటాలపై చేసిన నృత్య ప్రదర్శనలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. యోగ గురు శ్రీనివాస్ విద్యార్థులతో చేసిన యోగాసనాల ప్రదర్శన, గౌతమి స్కూల్, శ్రీకృష్ణాపురం, కందమామిడి, గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు.

డిగ్రీ కళాశాల విద్యార్థులకు మొదటి బహుమతి

దేశభక్తి, సాంస్కృతిక ప్రదర్శనల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ, పాడేరు కేజీబీవీ బాలికలకు ద్వితీయ, దిగుమోదాపుట్టు బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు తృతీయ బహుమతులు వచ్చాయి. మార్చ్ ఫాస్ట్‌లో కుమ్మరిపుట్టు ఈఎంఆర్ఎస్ విద్యార్థులు ప్రథమ, పాడేరు ఇంగ్లీష మీడియం విద్యార్థులు ద్వితీయ, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాల్లో నిలిచారు.



తలారిసింగి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మానవ పిరమిడ్ విన్యాసం



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్



హర్ ఘర్ తిరంగా బ్యానర్‌పై సంతకం చేస్తున్న కలెక్టర్

రోడ్డా.. చెరువా?

అధ్వానంగా అంతర్రాష్ట్ర రహదారి అడుగడుగునా పెద్ద గోతులు

- మడుగులను తలపిస్తున్న గోతులు
- గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రయాణికులు

సీలేరు, ఆగస్టు 15 :

సీలేరు-డొంకరాయి మధ్య గల అంతర్రాష్ట్ర రహదారి అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై పడిన గోతుల్లో నీరు చేరి చెరువులా తయారైంది. ఈ రహదారిలో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. అడుగడుగునా గోతులమయం కావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

సీలేరు నుంచి పాలగెడ్డ వరకు గల 17 కిలోమీటర్ల అంతర్రాష్ట్ర రహదారి పూర్తిగా గోతులమయం అయ్యింది. ఈ 17 కిలోమీటర్ల ప్రయాణానికి గంట సమయం పడుతుంది. కార్లు, ఆటోలు వంటి వాహనదార్లు తమ వాహనాలను జాగ్రత్తగా నడపకపోతే ఏదో గోతిలో పడి మరమ్మతులకు గురై నిలిచిపోవడం ఖాయం. అలాగే జీకేవీధి మండల కేంద్రం నుంచి సీలేరు వచ్చే ప్రధాన మార్గంలో నూతిబంద వరకు 10 కిలోమీటర్ల రహదారి కూడా పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకుంది. ఈ మార్గంలో నిత్యం బస్సులు ఎక్కడిక్కడ మరమ్మతులకు గురై నిలిచిపోతున్నాయి. అలాగే అత్యవసర రోగులు, గర్భిణులను ఆసుపత్రికి తరలించాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్రాష్ట్ర రహదారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అయినా అంతర్రాష్ట్ర రహదారికి మోక్షం కల్గించి ఈప్రాంత ప్రయాణికుల రహదారి కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.



సీలేరు-డొంకరాయి మధ్య రోడ్డుపై ఏర్పడిన పెద్ద గొయ్యి



మంగంపాడు వద్ద గోతులమయమైన అంతర్రాష్ట్ర రహదారి

నిలిచిన పాడేరు డిపో బస్సు

పాడేరు డిపోకు చెందిన పాడేరు-భద్రాచలం బస్సు మంగళవారం భద్రాచలం నుంచి పాడేరు వెళుతుండగా డొంకరాయి- సీలేరు మార్గం మధ్యలో తెలుగు క్యాంప్ వద్ద ఆగిపోయింది. క్రాస్ జాయింట్ బోల్టులు విరిగిపోయి బస్సు నిలిచిపోయింది. ఈ సమయంలో బస్సులో ఉన్న 10 మంది ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి వారి గమ్యస్థానాలకు తీవ్ర ఇబ్బందులు పడి చేరుకున్నారు. గోతులమయమైన రోడ్డు వలనే బస్సు జాయింట్ బోల్టులు విరిగిపోయి నిలిచిపోయినట్టు బస్సు సిబ్బంది పేర్కొన్నారు.



సరియా ఎంపీపీ పాఠశాల వద్ద జాతీయ జెండాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు

టీచర్ లేని బడిలో జెండా పండగ

- ఏడాదిన్నరగా ఉపాధ్యాయుడు లేని సరియా ఎంపీపీ పాఠశాల
- స్కూల్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

అనంతగిరి, ఆగస్టు 15: ఉపాధ్యాయుడు లేకపోయినా ఆ పాఠశాల వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సంఘటన మండలంలోని జీనబాడు పంచాయతీ సరియా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద చోటుచేసుకుంది. సరియా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఏడాదిన్నర క్రితం పదోన్నతిపై వెళ్లిపోయారు. ఇప్పటికీ ఆ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించకపోవడంతో విద్యార్థులు ఇంటి వద్ద ఉంటు న్నారు. అనంతగిరి మండల పరిధిలో ఈ పాఠశాల ఉన్నప్పటికీ హుకుంపేట మండలం బాకూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధికి వస్తుంది. బాకూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థులు భవిష్యత్తుకు పునాదులు వేయాలని సరియా గ్రామస్థులు కోరుతున్నారు.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న పాడేరు మార్కెట్

మార్కెట్‌కు శ్రావణమాస కళ

కొనుగోలుదారులతో రద్దీ

పాడేరురూరల్, ఆగస్టు 15: పాడేరు మార్కెట్‌లో గురువారం శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత సందడి కనిపించింది. శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో గురువారం పాడేరు మార్కెట్ కొనుగోలు దారులతో రద్దీగా కనిపించింది. పూలు, పండ్లు, వస్త్ర, బంగారు దుకాణాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మార్కెట్ సందడిగా ఉంది. కాగా పూలు, పండ్ల ధరలు అమాంతం పెరిగిపోవడంతో కొనుగోలుదారులు కాస్త ఇబ్బంది పడ్డారు.

నేటి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' రద్దు

పాడేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించేందుకు ప్రతి శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ వారం రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఈ శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమ అర్జీల సమర్పణకు శుక్రవారం రావద్దని కలెక్టర్ సూచించారు.

చిన్నారికి పునర్జన్మ

- సీపీఆర్ చేసి బతికించిన వైద్యాధికారిణి
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

అనంతగిరి, ఆగస్టు 15:

ఓ చిన్నారికి ఓ వైద్యాధికారిణి సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససికేషన్) చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మండలంలోని కాశీపట్నం పంచాయతీ వై.కొత్తవలస గ్రామంలో బూరెడ్డి ప్రియాంక(4)కు సెరిబ్రల్ మలేరియా కారణంగా మూర్ఛ వచ్చి పరిస్థితి విషమంగా మారింది. బుధవారం కాశీపట్నంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ఆ బాలికను తల్లిదండ్రులు బైక్ అంబులెన్స్‌లో తీసుకువచ్చారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ సాధన, అనంతగిరి పీహెచ్‌సీ వైద్యాధికారిణులు జ్ఞానేశ్వరి, జాహ్నవి ఆ చిన్నారిని పరీక్షించి ఎస్‌కోట ఆస్పత్రికి తరలించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అయితే తల్లిదండ్రులు ఆ చిన్నారిని తిరిగి స్వగ్రామం తీసుకువెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న వైద్యాధికారిణులు జ్ఞానేశ్వరి, జాహ్నవి, కార్యదర్శి వరలక్ష్మితో గ్రామానికి వెళ్లే సరికి చిన్నారి చలనం లేకుండా పడి ఉంది. వైద్యాధికారిణి జ్ఞానేశ్వరి ఆ చిన్నారికి ఐదు నిమిషాల పాటు సీపీఆర్ చేయడంతో ఆ బాలిక స్పృహలోకి వచ్చింది. వెంటనే ఎస్.కోట సీహెచ్‌సీకి చిన్నారిని ఆటోలో తరలించి వైద్యసేవలు అందించారు. దీంతో ఆ చిన్నారి ప్రస్తుతం కోలుకుంటోంది. చిన్నారి ప్రాణాలు కాపాడిన వైద్యాధికారిణికి తల్లిదండ్రులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మలేరియా ప్రబలకుండా గురువారం ఉదయం వైద్య సిబ్బంది దోమల మందు స్ప్రే చేసి గిరిజనులకు అవగాహన కల్పించారు.



ఎస్‌కోట సీహెచ్‌సీలో కోలుకుంటున్న చిన్నారి ప్రియాంక

ఘనంగా స్వాతంత్ర్య వేడుక


బెలూన్లు విడిచిపెడుతున్న మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, దీపికా పటేల్


అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఏర్పాటు చేసిన స్టాల్‌లో పంటల గురించి మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ దీపికాపటేల్ తదితరులకు వివరిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు


అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో చిన్నారుల నృత్యాలు


కార్యక్రమానికి హాజరైన ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ


పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి అనిత



స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థినుల విన్యాసాలు


దేశ నేతల వేషధారణలో చిన్నారులు


స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ఎన్‌సీసీ కేడెట్లు, విద్యార్థులు, విద్యార్థినులు,


స్టాల్‌లో పదార్థాలను చూస్తున్న హోం మంత్రి అనిత


వేడుకల్లో వేదికను అలంకరించిన ఎంపీ, కలెక్టర్, మంత్రి, ఎస్పీ, ఎమ్మెల్యే

ఉత్తమ అధికారులకు పురస్కారాలు


రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నుంచి ఉత్తమ పోలీసు సేవా పురస్కారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ శశిభూషణరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు ఏడీ ఎస్. గోపాలరాజా, జిల్లా వ్యవసాయాధికారి బి. మోహనరావు, ఏపీఈపీడీసీఎల్, ఈఈ కె. రాజశేఖర్, సివిల్ సప్లయి, డీఎం పి.జయంతి, డీఆర్‌డీఏ పీడీ కె. శచీదేవి, డీఎఫ్‌వో జి. లక్ష్మణ్, డ్వామా పీడీ ఈ. సందీప్ (కుడి నుంచి ఎడమ వైపు)

తుమ్మపాల(అనకాపల్లి), ఆగస్టు 15 : అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పలువురు అధికారులు ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు.

అనకాపల్లి జిల్లా నుంచి ఎస్.గోపాలరాజా (సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడీ), జీవీటీ జగదీష్ (ఏడీ, ఐసీ, డబ్ల్యూ డీఏటీజీఎస్‌సీ), బి.మోహనరావు (జిల్లా వ్యవసాయాధికారి), కె.రాజశేఖర్ (ఈపీడీసీఎల్, ఈఈ), కేవీఎల్ఎస్ మూర్తి (డీసీఎస్‌ఓ), పి. జయంతి (సివిల్ సప్లయి, డీఎం), జి. రామారావు (డిస్ట్రిక్ట్ ఇకోస్ అండ్ స్టేట్ ఆఫీసర్, జేడీ), ఎస్.మంజులావాణి (జీఎస్‌డబ్ల్యూఎస్, నోడల్ ఆఫీసర్), కె. శచీదేవి (డీఆర్‌డీఏ, పీడీ), ఎ. నాగలక్ష్మి (డీటీఆర్‌పీ, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్), జి.లక్ష్మణ్ (డీఎఫ్‌వో), జి.ప్రభాకరరావు (డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్), ఈ.సందీప్ (డ్వామా పీడీ), ఆర్. శిరీషా రాణి(డీపీవో)అవార్డులను అందుకున్నారు.

కలెక్టరేట్ నుంచి..

ఎ. శ్రీనివాసరావు (కలెక్టరేట్ ఏ సెక్షన్), వైఎస్‌వీవీ ప్రసాదరావు (ఓఎస్‌డీ, రీసర్వే), ఆర్. నరసింహమూర్తి (కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్), పి.లక్ష్మీదేవి (కలెక్టరేట్, కో-ఆర్డినేషన్ సెక్షన్), ఎ. వెంకటసాయి (సీసీటూ డీసీ), ఎంఎస్ అరుణ్‌కుమార్ (డీటీ ల్యాండ్ సెక్షన్), ఎం. వీరభద్రాచారి (డీటీ లీగల్ సెక్షన్), ఎ. రవిబాబు (డీటీ, కో-ఆర్డినేషన్ సెక్షన్), ఎం.జయశ్రీ (డీటీ, ల్యాండ్ సెక్షన్), పి. సత్యనారాయణ (డీటీ పీజీఆర్ఎస్ సెక్షన్)

పోలీస్ శాఖ నుంచి..

ఎస్.అప్పలరాజు (డీఎస్పీ, ఎస్‌డీపీవో, అనకాపల్లి), ఎల్.అప్పలనాయుడు (సీఐ,కొత్తకోట), వి.సత్యనారాయణ (ఎస్ఐ, అనకాపల్లి), డీడీ నాయుడు (పీసీ, చీడికాడ), డి.సంతోష్‌కుమార్ (పీసీ, రోలుగుంట), కె. చంద్రకళ (ఉమెన్ పీసీ, చోడవరం), కె. సుధాకర్ (ఎస్ఐ, నర్సీపట్నం), ఎం. ఉపేంద్ర (ఎస్ఐ, కృష్ణాదేవిపేట), బి.జోగారావు (ఎస్ఐ, పాయకరావుపేట), కె.వెంకటలక్ష్మి (ఉమెన్ పీసీ, గొలుగొండ), ఎస్. బాలసూర్యారావు (సీఐ, పరవాడ), ఎస్ఐ గఫూర్ (సీఐ, ఎలమంచిలి), పి.నాగేశ్వరరావు (డీఎస్పీ, డీఏఆర్, అనకాపల్లి), కె.కుమారస్వామి (సోషల్ మీడియా అండ్ సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్), డి. యమున (ఎస్ఐ, దిశ పోలీస్‌స్టేషన్, అనకాపల్లి), వి. శ్రీనివాసరావు (హెచ్‌సీ, అనకాపల్లి), కె. అనురాధ (ఉమెన్ పీసీ, అనకాపల్లి), బీటీ నాయుడు (అనకాపల్లి), ఎస్. సత్యనారాయణ (హెచ్‌సీ, అనకాపల్లి), వి. గోవిందరావు (హెచ్‌జీ, నక్కపల్లి), ఆర్.దమయంతి (ఉమెన్ హోంగార్డు, యూనిట్ హాస్పటల్), ఆర్. తిరమలేసుయాదవ్ (అనకాపల్లి)

రెవెన్యూ శాఖ నుంచి..

వి. శ్రీనివాసరావు (డీటీ, అనకాపల్లి), వై. శ్రీరామ్మూర్తి (డీటీ, అనకాపల్లి), ఎన్.సతీష్ (ఎంఆర్ఐ, దేవరాపల్లి), పి. చినఅప్పారావు (వీఆర్వో, అచ్యుతాపురం), బి. శ్రీనివాసరావు (వీఆర్వో, పరవాడ), వై. శ్యామ్‌కుమార్ (డీటీ, నర్సీపట్నం), డి. గోపి (వీఆర్వో, తిమ్మాపురం), టి. సత్తిరాజు(ఈ- డివిజనల్ మేనేజర్).

వ్యవసాయ శాఖ నుంచి..

వి. రవీంద్రనాథ్ (ఏడీ, చోడవరం), పి. విజేత (ఏఓ, అనకాపల్లి), జి. శ్రీనివాసరావు (డ్రైవర్, అనకాపల్లి), ఎం. బాలరాజు (ఏజీఆర్‌టీ, ఎక్సటెన్షన్ ఆఫీసర్) ఎస్ఎస్ఎస్ నాయుడు (విలేజ్ అసిస్టెంట్, నర్సీపట్నం), డి. బాబ్జి (మెసెంజర్, అనకాపల్లి)

జెడ్‌జీఎన్ఎఫ్ -నేచ్యురల్ ఫార్మింగ్..

అద్దెపల్లి చినబ్బాయి (డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్)

ఏపీఈపీడీసీఎల్..

ఎన్.సురేష్ (ఈఈ, లంకెలపాలెం), ఇ.కృష్ణ (ఏఈ, నక్కపల్లి), ఎన్.వెంకటరావు (ఏఈ, చీడికాడ), కె. వేణుగోపాలరావు (జేఈ, అనకాపల్లి), పి. బాబురావు, (లైన్‌మన్, శంకరం), జీఎస్ ప్రకాశరావు (అసిస్టెంట్ లైన్‌మన్,అనకాపల్లి), వేగి గోవింద్ (జెఎల్ఎం, రాంబిల్లి).

పశుసంవర్థక శాఖ..

డాక్టర్ డబ్ల్యు రాంబాబు (ఏడీ, నర్సీపట్నం), డాక్టర్ సీహెచ్. గణేష్ (అసిస్టెంట్ సర్జన్, చోడవరం)

ఏపీఎస్‌డబ్ల్యుఆర్ఈఐ సొసైటీ..

జి. గ్రేస్(ప్రిన్సిపాల్,అంబేద్కర్ గురుకులం తాళ్లపాలెం)

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, అనకాపల్లి

ఎం. ప్రసన్నకుమార్ (స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్)

ఏపీఎస్ ఆర్టీసీ..

పీవీ నరసింహారావు (డీఈఈ, అనకాపల్లి), వి. త్రిమూర్తులు (సెక్యూరిటీ సబ్ ఇన్‌స్పెక్టర్, అనకాపల్లి).

డీఆర్‌డీఏ కార్యాలయం..

పి. వెంకటరమణ (డీపీఎం), పీఎస్ఎస్ఆర్‌జీ ఆదినారాయణ (డ్రైవర్), ఏఎం రాజేశ్వరి (ఏరియా కో-ఆర్డినేటర్), ఎం. చినతల్లి (ఏపీఎం), వి. నూకరాజు (సీసీ), కె. గణపతి (సీసీ).

డిప్యూటీ కేన్ కమిషనర్..

పి. సూరిఅప్పారావు (జూనియర్ అసిస్టెంట్)

డ్వామా..

డి.ఎరకయ్య (ఏపీవో, మునగపాక), ఆర్.శ్రీనివాసరావు (కంప్యూటర్ ఆపరేటర్, అనకాపల్లి), సతీష్ (ఇంజినీరింగ్ కన్సల్టెంట్, బుచ్చియ్యపేట), కె. క్రాంతికుమార్ (టెక్నికల్ అసిస్టెంట్, నక్కపల్లి), డి.శ్రీనివాసరావు (కంప్యూటర్ ఆపరేటర్, ఎస్.రాయవరం), జి.లోవలక్ష్మి (ఫీల్డ్ అసిస్టెంట్).

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్..

డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు (డీసీహెచ్ఎస్, అనకాపల్లి), డాక్టర్ వి. మహేశ్వరరావు (సివిల్ సర్జన్, అనకాపల్లి), సీహెచ్. లత (స్టాఫ్‌నర్సు, అనకాపల్లి), డాక్టర్ జి. లత (సివిల్ అసిస్టెంట్ సర్జన్, నర్సీపట్నం), కె. రవికిరణ్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్, నక్కపల్లి),

ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్..

జి. రమాదేవి (అసిస్టెంట్ డైరెక్టర్ , అనకాపల్లి),

ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్..

జి. పద్మలత (సీనియర్ అసిస్టెంట్, నర్సీపట్నం)

హయ్యర్ ఎడ్యుకేషన్....

డాక్టర్ వై. పోలిరెడ్డి, లెక్చరర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, ఎలమంచిలి.

అగ్నిమాపక శాఖ..

డి.రాంబాబు (స్టేషన్ ఫైర్‌ఆఫీసర్, ఎలమంచిలి), ఎస్. భోగేశ్వరరావు (లీడింగ్ ఫైర్‌మన్, మాడుగుల), కె. రమేష్‌బాబు (ఫైర్‌మన్, నర్సీపట్నం).

మత్స్యశాఖ..

పి. నాగమణి (ఫిషర్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, నర్సీపట్నం)

అటవీ శాఖ..

చంద్రశేఖర్ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్), పీవీ రవివర్మ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, చోడవరం),

పీడీ హౌసింగ్....

పీవీఎస్ఎన్ఆర్ ప్రసాద్ (డీవైఈఈ, చోడవరం), జీసీహెచ్ మల్లునాయుడు, (ఏఈ, సబ్బవరం)

పంచాయతీరాజ్ డిపార్టుమెంట్..

ఎంపీఎస్ లోవరాజు (పంచాయతీ కార్యదర్శి, బుచ్చియ్యపేట), జీవీఎల్ నరసింహారావు (డీపీఎం, అనకాపల్లి)

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్..

జీఎస్ఎస్ ప్రసాద్ (ఎస్‌డీ, చోడవరం)

రహదారులు, భవనాల శాఖ..

ఎం. నాగమోహనరావు (ఈఈ, నర్సీపట్నం), కె.గణేశ్వరరావు (ఏఈఈ, పాయకరావుపేట), జె. కొండలరావు (గ్యాంగ్ మజ్దూర్, అనకాపల్లి).

ఏపీఐఐసీ అచ్యుతాపురం జోన్..

డి. వరశ్రీనుబాబు (డిప్యూటీ జీఎం, ఏపీఐఐసీ, అనకాపల్లి జోన్)

సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్..

పి. నిర్మల (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, కశింకోట)

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు...

కె. ఈశ్వరదొర (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అనకాపల్లి), ఎం. వెంకన్న (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, అనకాపల్లి), వి. రామారావు (సర్వేయర్, ఎలమంచిలి), మహ్మద్ వజిహుద్దీన్ (విలేజ్ సర్వేయర్, చౌడువాడ), ఎంఎంకె నాగేశ్వరరావు (చైన్‌మెన్, అనకాపల్లి), ట్రెజరరీ అండ్ అకౌంట్స్ ఎం. బాల జయకుమార్ (ఎస్టీవో, అనకాపల్లి), జి. సూర్యప్రసాద్ (సీనియర్ అసిస్టెంట్, అనకాపల్లి)

ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్..

పి.శివరామగోపాల్ (ఎంవీ ఇన్‌స్పెక్టర్, అనకాపల్లి), ఎస్‌వీఆర్ మూర్తి (అసిస్టెంట్ ఎంవీ ఇన్‌స్పెక్టర్)

ఇరిగేషన్ డిపార్టుమెంట్..

భార్గవ్ కుమార్ (ఏఈఈ, చోడవరం), ఎ. స్వామినాయుడు (ఏఈఈ, నర్సీపట్నం)

ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్..

సీహెచ్. శ్రీదేవి, (సీడీపీవో,వి.మాడుగుల), ఎం. ఝాన్సీరాణి (సూపర్‌వైజర్, అనకాపల్లి), ఎం.లక్ష్మి (ఏడబ్ల్యూహెచ్, ఎలమంచిలి), కె. లక్ష్మణరావు (ఆఫీస్ సబార్డినేట్, అనకాపల్లి), ఆర్. సత్యవతి (ఏడబ్ల్యూడబ్ల్యూ, గొలుగొండ), ఎడ్ల హారిక (పీఎస్, వెంకుపాలెం), టి. రమేష్ (కోటవురట్ల), ఎస్.కె.బీబీ వర్మ(విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, చీడికాడ).

జిల్లా పరిషత్ :విశాఖ..

కె. స్వప్న (ఎంపీడీవో, పాయకరావుపేట), పీవీవీ మోహన్‌కుమార్ (ఎంపీడీవో , అనకాపల్లి).

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15: స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన 11 విద్యార్థుల బృందాలు పాల్గొన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో కొక్కిరాపల్లి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ బహుమతిని, పరవాడ మండలం తానాం ఎంజేపీఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతిని, కశింకోట జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తృతీయ బహుమతిని దక్కించుకున్నారు. వీరికి ముఖ్యఅతిథి హోం మంత్రి వంగలపూడి అనితతోపాటు ఎంపీ సీఎం రమేశ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం. దీపిక, జాయింట్ కలెక్టర్ జాహ్నవి పాల్గొన్నారు.


మొదటి బహుమతి అందుకుంటున్న ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కొక్కిరాపల్లి విద్యార్థినులు

ఆకట్టుకున్న స్టాల్స్..

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. స్టాల్స్‌ను హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం. దీపిక, జేసీ జాహ్నవిలు సందర్శించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ సమగ్రశిక్ష అభియాన్, జీవీఎంసీ మెప్మా, అటవీశాఖ, ఉద్యానవనశాఖ , ఏపీఎంఐపీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇదిలా ఉండగా అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజిన్ల ద్వారా త్రివర్ణ పతాకం రంగులో చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


మూడవ బహుమతి అందుకుంటున్న కశింకోట జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు


రెండవ బహుమతి అందుకుంటున్న తానాం బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు

వయో వృద్ధులకు సత్కారాలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 : స్థానిక గవరపాలెం దిబ్బవీధి సీతారామస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 70 ఏళ్లు పైబడిన పది మంది వృద్ధ మహిళలను నిర్వాహకులు గురువారం ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర దినోత్సవాల్లో భాగంగా పది మందిని ఆలయ ఛైర్మన్ దాడి భాస్కరరావు, ఆలయ సేవాదళ్ సభ్యులు సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీధి పెద్దలు దొడ్డి వెంకట సత్యనారాయణ, మద్దాల కృష్ణారావు, సూరిశెట్టి జగ్గారావు, కాండ్రేగుల అప్పారావు, కొణతాల వాసు, యల్లపు గోవింద పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	80.00
లైవ్ ధర	100.00
విత్ స్కిన్	170.00
స్కిన్ లెస్	180.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	490
విజయనగరం	494
శ్రీకాకుళం	494

గ్రామ స్వరాజ్యం కూటమి పాలనతోనే సాధ్యం

▸▸ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, ఆగస్టు 15 : బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కూటమి పాలనలోనే సాధ్యమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం తన స్వగృహం వద్ద ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ విజన్ ఉన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఈ రాష్టానికి ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణలో తహసీల్దారు అంబేద్కర్, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ విజయ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సీతారామరాజు, ఈఓ పీఆర్డీ బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న హోం మంత్రి వి.అనిత

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

పాడేరు రూరల్, ఆగస్టు 15 : పాడేరు మండలంలో గురువారం వాడవాడలా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో పీవో వి.అభిషేక్ పతాకావిష్కరణ చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాంమల్లుదొర, భగవాన్ బిర్సాముండ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వీఎస్ ప్రభాకర్, టీడబ్ల్యూ డీడీ ఐ.కొండలరావు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళి, టీడబ్ల్యూ ఈఈ డీవీఆర్‌ఎం రాజు, ఏవో ఎం.హేమలత తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జేసీ, ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ డాక్టర్.ఎంజే అభిషేక్ గౌడ్ పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అమిత్ బర్దర్ పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎంపీ జి.తనూజారాణి పతాకావిష్కరణ చేసి క్రీడల్లో విజేతలకు బహుమతులు అందించారు. మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి పతాకాన్ని ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, పంచాయతీ పాలక వర్గ ప్రతినిధులు, టీడీపీ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, ఈవో, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ ఆర్‌వీ రమేష్, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు దివాకర్, సత్యనారాయణ,



పతాకావిష్కరణ చేస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్



జెండా ఎగుర వేస్తున్న ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ అభిషేక్ గౌడ్

మనోహర్, జయంతి, మహాలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సీఐ కార్యాలయం వద్ద సీఐ డి.నవీన్‌కుమార్, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మణరావు, ఎస్ఈబీ స్టేషన్ వద్ద ఎస్ఐ సురేష్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కె.సాయినవీన్,ప్రభుత్వ ఉడిఇగీఈక్రకళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఎం.చిట్టబ్బాయి, ప్రథమ శ్రేణి జ్యుడీషియర్ కోర్టు, ఐసీడీఎస్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం, శాఖా గ్రంథాలయం, పీటీడీ డిపో వద్ద ఆయా శాఖల అధికారులు పతాకావిష్కరణ జరిపి వేడుకలను విజయవంతంగా చేపట్టారు. రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వద్ద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా పతాకావిష్కరణలు చేపట్టారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఎన్డీఏ కూటమి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి స్వగృహం కుమ్మరిపుట్టులో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈశ్వరి పతాకావిష్కరణ చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కెవీ.సురేష్‌కుమార్, బొర్రా విజయరాణి, డి.వెంకటరమణ, జి.శివకుమార్, బుద్ద జ్యోతికిరణ్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంపూరి గంగులయ్య పతాకావిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని 30 విద్యా వికాసం కేంద్రాల్లో పిల్లలతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎఫ్‌పీసీ సీఈవో శంకర్, ఫౌండేషన్ సిబ్బంది ఉమా వెంకటేష్, చంటి, సత్యనారాయణ, సింహాద్రి, హరీష్, రమాదేవి, చినతల్లి పాల్గొన్నారు.

380 మందికి ఉత్తమ సేవా పురస్కారాలు

ప్రశంసాపత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఆర్‌డీఏ పీడీ మురళి



వీవీఎస్ శర్మ



సూర్యలక్ష్మి



జమాల్ బాషా



పీఎస్ కుమార్



సాయినవీన్



పి.రాములు

పాడేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 62 శాఖలకు చెందిన 380 మంది అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ప్రశంసాపత్రాలను అందించారు. అలాగే గత నెలలో చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో వరద బాధిత ప్రజలకు సేవలందించిన వివిధ శాఖలకు చెందిన సుమారు వంద మందికి సత్కారం చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ వి.మురళీ, ఐసీడీఎస్ పీడీ ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నంద్, జిల్లా ఆడిట్ అధికారి సువర్ణ ఫణి, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ సి.జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వీవీఎస్.శర్మ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ శివయ్య, పాడేరు ఎంపీడీవో సాయినవీన్, సర్వే విభాగం ఏడీ వై.మోహనరావు, డీఎల్‌పీవో పీఎస్.కుమార్, జిల్లా రవాణా అధికారి లీలాప్రసాద్, అరకులోయ ఎంపీడీవో వెంకటేశ్, ముంచంగిపుట్టు ఎంపీడీవో కిరణ్‌కుమార్, మారేడుమిల్లి ఎంపీడీవో వీరకిశోర్, రంపచోడవరం ఎంపీడీవో హరికృష్ణ, పాడేరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వామిత్ర, కొయ్యూరు ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్, ఈపీడీసీఎల్ ఈఈ అప్పారావు, ఏడీఈ మల్లేశ్వరరావు, ఏఈఈ శ్రీనివాసరావు, ఆర్‌టీసీ డీఎం శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, అలాగే వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి కలెక్టర్ దినేశ్‌కుమార్ ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే అభిషేక్‌గౌడ్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి, గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీ ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ డీవీఆర్‌ఎం రాజు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళి, ఐసీడీఎస్ ఎన్.సూర్యలక్ష్మి, వివిధశాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మోహనరావు



సుబ్రహ్మణ్యం



బి.కల్యాణి



సీతారామయ్య



నాయుడు



ప్రశాంత్‌కుమార్



అప్పారావు

స్వాతంత్ర్యం త్యాగధనుల పుణ్యఫలం : ఎంపీడీవో

కొయ్యూరు, ఆగస్టు 15 : ఎందరో త్యాగమూర్తుల త్యాగానికి ప్రతి ఫలంగానే మనం స్వాతంత్ర్యంతో కూడిన జీనన్ని సాగించే అవకాశం ఏర్పడిందని ఎంపీడీవో సీతయ్య నాయుడు, ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, తహసీల్దారు తిరుమలరావు పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించి మండలంలో జాతీయ పతాకావిష్కరణలను ప్రభుత్వ కార్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, బ్యాంకులతో పాటు గ్రామ సచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సీతయ్య, తహసీల్దారు కార్యా లయంలో తహసీల్దారు తిరుమలరావు, కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్ల వద్ద ఆయాస్టేషన్ల సిబ్బందితో కలసి సీఐ వెంకటరమణ, కొయ్యూరు మంప ఎస్‌ఐలు రామకృష్ణ లోకేష్ పతాకావిష్కరణ చేశారు. చిట్టింపాడులో జెడ్‌పీటీసీ వారా నూకరాజు, చుట్టుబంధలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, చిట్టిబాబు, డౌనూరులో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాస్, మండల వ్యాప్తంగా గల 23 గ్రామ సచివాలయాలలో ఆయా సర్పంచులు, కార్యదర్శులు, సిబ్బంది, ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో రాంబాబు వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్యాలయాల సిబ్బంది, పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతలు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సీతయ్య

ఉత్సాహంగా పతాకావిష్కరణలు



పతాకావిష్కరణ చేస్తున్న ఎఫ్ఆర్వో

జి.మాడుగుల, ఆగస్టు 15 : మండలంలో 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు పంచాయతీల్లో నిర్వహించిన జెండా పండుగలో పలు పార్టీల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో లోహిత్ జయసాగర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నర్సమ్మ, సీఐ రమేశ్, ఎస్ఐ శ్రీనివాస్, వైద్యాధికారులు రవిచంద్రశేఖర్, శశికాంత్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్వో అప్పలనాయుడు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన పలువురి ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎఫ్ఎస్‌వోలు వెంకటేశ్వర్లు, జి.శ్రీరాములు, సిబ్బంది మాధవి, సంధ్యారాణి, సత్తిబాబు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎవో సూర్యనారాయణ మూర్తి జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాలను ఎగరవేసి జెండా పండుగలను ఘణంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ, స్వీట్స్ పంచి పెట్టారు.



ముంచంగిపుట్టులో ఎంపీడీవో కార్యాలయం వద్ద..

మండలాల్లో స్వాతంత్ర్య సంబరాలు



హుకుంపేట : జెండా ఎగురవేస్తున్న శ్రావణ్, పాల్గొన్న టీడీపీ నేతలు



డుంబ్రిగుడ : వేడుకలో పాల్గొన్న తహసీల్దార్ త్రినాథరావునాయుడు



అనంతగిరి : పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీడీవో నగేశ్

హుకుంపేట ఆగస్టు 15 : మండలంలోని గడుడుపల్లిలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి, టీడీపీ నేత కిడారి శ్రావణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన థింసా, గిరిజన సంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలు అలరించాయి. యువకులకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటరమణ, పోలీసుస్టేషన్ వద్ద సీఐ నాయుడు, స్థానిక ఎస్ఐ సతీష్, ఎంఈవో చెల్లయ్య తదితరులు జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నేతలు లక్ష్మణుడు, తులసీరావు, సాగరి సుబ్బారావు, జన్ని వెంకరమణ, సర్పంచ్ సత్యవతి, సారగరి సత్యవతి, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కోలాహలంగా ఉత్సవాలను నిర్వహించారు. డుంబ్రిగుడలో తహసీల్దార్ త్రినాథరావు నాయుడు, మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో జయఉమా జాతీయ జెండాను అవిష్కరించారు. కించుమండ, డుంబ్రిగుడ, బాలికల పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్టేషన్ వద్ద సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ కె.డి., జెన్‌కో ఎస్ఈ కార్యాలయం, డీఏవీ పాఠశాల వద్ద ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, జూనియర్ కాలేజీలో ప్రిన్స్‌పాల్ శంకరరావు, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి కె.సౌమ్య, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలవద్ద హెచ్‌ఎం నాగభూషణం, సచివాలయం వద్ద సీనియర్ సిటిజన్ సూర్యనారాయణ, సీఐటీయూ కార్యాలయం వద్ద గౌరవ అధ్యక్షుడు సుభాన్, వాలీబాల్ క్రీడా మైదానం వద్ద ఎస్ఐ రామకృష్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డీఏవీ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్ పి.దుర్గో, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, టీడీపీ నాయకులు కె.సన్యాశిరావు, కె.వల్లీప్రసాద్, రాము, తిరుమలరావు పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో నగేష్, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ మాణిక్యం, బాలికల-1 పాఠశాల వద్ద ఏటీడబ్ల్యూవో కూడ వెంకటరమణ, ఎంఈవో కిల్లో బాలాజీ, సచివాలయం వద్ద కార్యదర్శి బాలకృష్ణ, జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ రూతు, హెచ్‌ఎంలు మంగమ్మ, అప్పలస్వామి, విమలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, రెవెన్యూ కార్యాలయంలో డీటీ కుమార స్వామి, పోలీసు స్టేషన్‌లో సీఐ అప్పలనాయుడు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో లక్ష్మీదేవి, బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం పల్లవి, జూనియర్ బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కళాప్రదర్శనలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డీ పాపారావు, ఎస్సై అప్పలసూరి పాల్గొన్నారు.

అరకులోయ : మండల పరిషత్ కార్యాలయంలో పీంపీడీవో వెంకటేష్, తాహసీల్దార్ ఆఫీస్ వద్ద డీటీమత్స్యరాజు, అరకు పోలీస్ సర్కిల్ ఆఫీస్‌లో రుద్రశేఖర్, ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పార్వతి, మండల విద్యాశాఖ ఆఫీస్‌లో ఎంఈవో త్రినాథరావు, ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్‌ఎంలు, పెదలబుడు గ్రామ సచివాలయంలో కార్యదర్శి రాజ్‌కుమార్, పద్మాపురం సచివాలయంలో రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



అనంతగిరి పోలీసుస్టేషన్ వద్ద..



జీకే వీధిలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ అప్పలనాయుడు

పారిశుధ్య కార్మికులకు సన్మానం



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న జ్ఞానేశ్వరి, సర్పంచ్ పుష్పలత, కూటమి నాయకులు

చింతపల్లి, ఆగస్టు 15 : పంచాయతీ పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని టీడీపీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను సన్మానించి, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ కార్మికులు పని చేస్తున్నారని, వారి సేవలు ప్రతి ఒకరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, కూటమి నాయకులు రీమల ఆనందరావు, జైతి ప్రభాకరరావు, చిరంజీవి, చిన్న, సోమేశ్, భూషణం, ఉప సర్పంచ్ నూరు పాల్గొన్నారు.

బైక్‌లు ఢీ : ఇద్దరికి తీవ్ర గాయాలు



తీవ్ర గాయాల పాలైన ఓ మోటార్ సైక్లిస్టు

డుంబ్రిగుడ, ఆగస్టు 15 : పర్యాటక కేంద్ర చాపరాయి జలవిహారికి అనుకుని అంత్రిగుడ జాతీయ రహదారిలో రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. అరకు నుంచి పాడేరు వైపు, పాడేరు నుంచి అరకు వైపు వస్తున్న రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనదారుల్లో ఇద్దరికి కాళ్లు విరిగిపోయాయి. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను ప్రథమ చికిత్సను అందించి, అరకులోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మాజీ మంత్రి దృష్టికి సమస్యలు

డుంబ్రిగుడ, ఆగస్టు 15 : మండలంలో నెలకొన్న సమస్యలను మాజీ మంత్రి శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్టు టీడీపీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు తెలిపారు. పాడేరులోని శ్రావణ్ నివాస గృహంలో గురువారం శ్రావణ్‌కుమార్‌ను పలువురు టీడీపీ నేతలు కలిశారు. అనంతరం గత ప్రభుత్వం హయాంలో మండలంలో అభి వృద్ధి కుంటుపడిందన్నారు. కూటమిప్రభుత్వం రావడంతో గ్రామాల అభివృద్ధికి ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు, రహదారుల సమస్యలను పరిష్కరించాలని కోరినట్టు చెప్పారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశల వారీగా సమస్యల పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మాజీ మంత్రి చెప్పినట్టు టీడీపీ నేతలు వెల్లడించారు. రాష్ట్రగిరిజన మంత్రి దృష్టికి సమస్యలను వివరించి గిరిజన గ్రామాల్లో పూర్వవైభవానికి చర్యలు తీసుకుంటామని శ్రావణ్‌కుమార్ భరోసా ఇచ్చారన్నారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో ఎంపీటీసీ సభ్యురాలు గీత, టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు చిన స్వామి, త్రినాథ్, బోంజుబాబు తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన టీడీపీ మండల నేతలు

స్వాతంత్ర్య వేడుకల్ని పట్టించుకోని పశుసంవర్ధక శాఖ సిబ్బంది

పెదబయలు, ఆగస్టు 15 : అలాగే మండల మండల కేంద్రంలో గల పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు బేఖతరు చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవాలు నిర్వహించలేదు. ఈ కార్యాలయంలో సిబ్బంది హాజరైనప్పటికీ జాతీయ జెండా ఆవిష్కరించకపోవడం ఏమిటని స్థానికులు వాపోతున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా స్థానిక ఇంజనీరింగ్ కార్యాలయంలో ఆరు అడుగుల పోల్‌లో జెండా ఆవిష్కరించడంతో జాతీయ జెండాపై వారికి ఎంత గౌరవం ఉందోనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో వద్ద కానరాని వేడుకల సందడి

హెచ్‌ఎంపై ఎంఈవోకి ఫిర్యాదు

అనంతగిరి, ఆగస్టు 15 : మండలంలోని కొత్తూరు పంచాయతీ కేంద్రంలోని ఎంపీపీ పాఠశాలలోని జరిగిన స్వాతంత్ర్య దినోత్సవానికి ఆహ్వానించకపోవడంపై టీడీపీ నాయకుడు, వైస్ సర్పంచ్ గాలి నర్సింహమూర్తి గురువారం ఎంఈవో కిల్లో బాలాజీకి ఫిర్యాదు చేశారు. తమను అవమానపరచడంపై జిల్లా కలెక్టర్, డీఈవోకు కూడాఫిర్యాదు చేస్తామని తెలిపారు.

డీఆర్‌డీఏ శకటానికి ప్రథమ బహుమతి

పాడేరు, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో శకటాల ప్రదర్శనలో జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థకు ప్రథమ, ఐటీడీఏ కాఫీ విభాగం శకటానికి ద్వితీయ, రవాణా శాఖ శకటానికి తృతీయ స్థానం లభించింది.వేడుకల్లో వ్యవసాయ శాఖ, డీఆర్‌డీఏ, వైద్యారోగ్య శాఖ,ఐటీడీఏ కాఫీ, అగ్నిమాపక శాఖ, గిరిజన సహకార సంస్థ, రవాణా శాఖలు శకటాలను ప్రదర్శించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే అభిషేక్ గౌడ్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ విద్యా శాఖ డీడీ ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ డీవీఆర్‌ఎం రాజు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళి, ఐసీడీఎస్ ఎన్.సూర్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రథమ బహుమతి పొందిన డీఆర్‌డీఏ శకటం



వైద్యారోగ్యశాఖ డోలీ మోతల ప్రదర్శన



ఉద్యానవన శాఖ శకటం

చింతపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చింతపల్లి, ఆగస్టు 15 : మండల కేంద్రంపొరెస్టు డివిజన్ కార్యాలయంలో డీఎఫ్‌వో చిట్టపులి సూర్యనారాయణ పడాల్, ప్రాంతీయవ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ టి.రామకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి.వీరసాయిబాబు, జీసీసీ కార్యాలయంలో డీఎం పి.దేవరాజు, గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ కార్యాలయంలో డీఈఈ చాణిక్యరావు, పోలీసుస్టేషన్‌లో సీఐ కె.రమేశ్, ఏరియాఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ గంటా ప్రభావతి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో బీవీ రమణ, బాలికలు, బాలూర ఆశ్రమ పాఠశాల-1,2లో హెచ్‌ఎంలు జేఏ కొండలరావు, సాగిన రామరాజుపడాల్, పి.పండన్న, ఏపీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామేశ్వరం, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భారతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వి.అప్పారావు, తాజంగి కేజీబీవీలో ప్రిన్సిపాల్ సుమమాధురి, పంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్‌డీ శ్రీనివాసరావు, పాత బస్ స్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు సాగిన కృష్ణపడాల్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎంఈవో పనసల ప్రసాద్, డీటీ రాజ్‌కుమార్, ఏపీడీ లోకేశ్, ఏపీవో కొక్కుల లక్ష్మినారాయణ, శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యపు రెడ్డి, డాక్టర్ ఉజ్వలరాణి, ఎంఏవో శ్రీనివాసరావు, ఏవో రవీంద్ర, వర్తక సంఘం నాయకుడు పెదిరెడ్ల బేతాళుడు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట రమణ పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ అనూషాదేవి

ఆంజనేయ విగ్రహాలు పంపిణీ

కొయ్యూరు, ఆగస్టు 15 : గ్రామాల్లో రామనామ సంకీర్తనలు చేయడంతో పాటు ధర్మ రక్షణార్థం ఆదివాసీ ప్రాంతంలో ఆలయాల పోషణకు సిద్ధం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డీవీడీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివాసీ గ్రామాల్లో ప్రతీ మంగళవారం బాలబాలికలతో పాటు పెద్దలు రామ నామ సంకీర్తనలు చేసుకునేందుకు సంకల్పించిన వారికి దాతల సహకారంతో సమకూరిన అభయాంజనేయ విగ్రహాలను గురువారం బంగారమ్మపేట, రాజుపేట తదితర పలు గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాలు అందజేస్తున్న ప్రసాద్

ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ పీవోగా విజయలక్ష్మి

అరకులోయ, ఆగస్టు 15 : ఆంధ్రా యునివర్శిటీ పరిధిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ పీవోగా అరకులోయ ప్రభుత్వ డిగ్రీకళాశాల చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి అవార్డును అందుకున్నారు. గురువారం ఏయూలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఆమెకు ఈ అవార్డులను ఏయూ వైస్ చాన్సలర్ ప్రొ.జి.శశిభూషణరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల కో-ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్‌కుమార్‌నాయక్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



ఏయూ వీసీ నుంచి అవార్డు అందుకుంటున్న విజయలక్ష్మి

స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులకు సన్మానం

పాడేరు రూరల్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి సీఏహెచ్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బడంగి భీమన్న వారసులు సోమన్న, పాడేరు మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కిల్లో గురు వారసుడు కిల్లో లైకోన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్.అభిషేక్ గౌడ్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, డీఆర్‌వో వి.పద్మావతి పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించిన కలెక్టర్ దినేష్ కుమార్

ముమ్మరంగా వాహన తనిఖీలు

ముంచంగిపుట్టు, ఆగస్టు 15 : ఎస్ఐ కె.రవీంద్ర ఆధ్వర్యంలో గురువారం సీఆర్పీఎఫ్, ఏపీఎస్పీ పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు.

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మండల నలుమూలల ముమ్మర గస్తీతో పాటు ఎక్కడికక్కడ వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

నేడు మోదకొండమ్మ ఆలయంలో సహస్ర నామ కుంకుమ పూజలు

పాడేరు రూరల్, ఆగస్టు 15 : పాడేరులో వెలసిన మోదకొండమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతాన్ని పురష్కరించుకొని శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి సహస్ర నామ కుంకుమ పూజలను నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.కోటిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.